యువకులు అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి

- కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

విజేత జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

మల్లాపూర్, మార్చి 26: గ్రామ యువకులు తమ వంతు బాధ్యతగా స మాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కో రుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల కోరారు. మంగళవారం మండల కేం ద్రంలోని కేవీఎస్ఆర్ స్టేడియంలో కొన్ని రో జులుగా మల్లాపూర్ క్రికెట్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ ముగింపు పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడా రు. యువత వ్యసనాల బారిన పడకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో క్రీడారంగం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఈ పోటీల్లో విజేతగా నిలిచిన వేంపల్లి జట్టు, రన్నర్‌గా నిలిచిన రాయికల్ జట్లకు ట్రోఫీలతో పాటు, నగదు అందజేశారు. అనంతరం గ్రామానికి చెందిన దేవదాయ కమిటీ అధ్యక్షుడు సంగ గంగారాజం తండ్రి గంగమల్లయ్య ఇటీవల మృతి చెందగా, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మసీద్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరై ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ1 రాజేశ్, నాయకులు క్యాతం జీవన్‌రెడ్డి, కొమ్ముల జీవన్‌రెడ్డి, బండి లింగస్వామిగౌడ్, నిర్వాహకులు మేకల సతీశ్, కిశోర్, అశోక్,శ్యామ్,రవి,నరేశ్ పాల్గొన్నారు.

SUIT SUMMONS
Under Order V, rule of CPC
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT METPALLI
O.S. NO. 52 OF 2023
Between:-
Koppera Rajeshwar Reddy ...Plaintiff
AND
Rachamalla Kishan & anothers ...Defendants
TO
D-1 Rachamalla Kishan, s/o. Narayana, age 58 yrs, occ: barber r/o Muthyampet v/o Mallial Mandal now residing at H.No. 1-3-72 Kondagattu of Jagtial Dist.
D-2 Rachamalla Sharada, w/o. Rachamalla Kishan, age 41 yrs, occ: barber r/o Muthyampet v/o Mallial Mandal now residing at H.No. 1-3-72 Kondagattu of Jagtial Dist.
Whereas the named plaintiff above suit against you, suit for Recovery of money. The above suit is posted for your appearance on 03-04-2024 at 10-30 A.M. Hence you are hereby informed to appear before the Hon'ble court either in person or through pleader on the above date failing which the matter will be decided in your absence.
// By order of the Hon'ble Court //
Sd/- Vadlakonda Mahender, Advocate
C/o H.No. 2-9/2, Thimmapur Village, Jagtial Rural Mandal of Jagtial District-505455

నమస్తే తెలంగాణ CLASSIFIED
CHANGE OF NAME
★I, MENENEE SUJATHA R/o. 4-97, KONDAPUR, MEDIPALLY, JAGITYAL, TS. I have Changed My Name As MENNENI SUJATHA W/o. MENNENI PRABHAKAR RAO
NT-328851

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

నీటి వృథాను అరికట్టాలి

మారుతీనగర్,మార్చి 26 : నీటిని పొదుపుగా వాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సూచించారు. మంగళవారం 'గుడ్‌మార్నింగ్ కోరుట్ల' కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి పట్టణంలోని 23వ వార్డులో పలు కాలనీల్లో పర్యటించి, స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పలు కాలనీల్లో వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీల్లా నీటిని, మురికికాలువల్లో నీటిని వదిలేసి వృథా చేయడాన్ని గుర్తించారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. పారిశుధ్య పనులను జాగ్రత్తగా చేయాలని మున్సిపల్ సిబ్బందికి వివరించారు. అలాగే, పలువురి వృద్ధుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్ ఒజ్జెల బుచ్చిరెడ్డి, మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సుధాకర్‌గౌడ్, నియోజకవర్గ నేత ఒజ్జెల శ్రీనివాస్, యువజన నాయకుడు మొరపు తేజ, చరణ్,జెట్టి నరేందర్,గంగరాజం, ప్రజాప్రతినిధులు,కాలనీవాసులు ఉన్నారు.

కోళ్ల పెంపకంపై రైతులకు శిక్షణ

కోరుట్ల, మార్చి 26: పట్టణంలోని పీవీ నరసింహరావు పశు వైద్య కళాశాలలో పశుగణ క్షేత్ర సముదాయం ఆధ్వర్యంలో మంగళవారం మేడిపల్లి మండలంలోని రైతులకు 'బ్రాయిలర్ కోళ్ల పెంపకంలో యాజమాన్య పద్ధతులు' అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పశుగణ క్షేత్ర విభాగ ధిపతి డాక్టర్ శ్రీదేవి, కళాశాల డీన్ మాధవరావు, వెటర్నరీ వైద్యులు శిరీషా, సుష్మ, దివ్య, సురేష్, రవికాంత్, సౌమ్య ఉన్నారు.

రూ.68వేలు పట్టివేత

ఇబ్రహీంపట్నం, మార్చి 26 : ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని బండలింగాపూర్ శివారులోని అంతర్ జిల్లా చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీల్లో రూ.68వేలు పట్టుబడ్డట్లు ఎస్ఐ అనిల్ మంగళవారం తెలిపారు. నిజామాబాద్ నుంచి మెట్‌పల్లి వెళ్తున్న ఓ కారులో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.68 వేల నగదును పట్టుకొని సీజ్‌చేసి సంబంధిత అధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

వెంకన్న హుండీ లెక్కింపు

కోరుట్ల, మార్చి 26: పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఆలయ హుండీ లెక్కింపు నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణలో హుండీ విప్పి లెక్కించగా రూ.60,928 ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారి విక్రమ్ తెలిపారు. ఇక్కడ ఆలయ జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, అర్చకులు ఉన్నారు.

గ్రాడ్యుయేషన్ డే వేడుక

జగిత్యాల, మార్చి 26 : జిల్లా కేంద్రంలోని రవీంద్ర ప్లే స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంతోవో గాయత్రి విద్యార్థులకు పట్టాలు ఇచ్చి సత్కరించారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌రావు, డైరెక్టర్ హరిచరన్‌రావు, సుమన్ రావు, కిషన్, రాజు, మౌనిక పాల్గొన్నారు.

పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేయాలి

- కలెక్టర్ యాస్మిన్ భాషా

మాట్లాడుతున్న కలెక్టర్, పాల్గొన్న అధికారులు

జగిత్యాల, మార్చి 26 : లోకసభ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జగిత్యాల జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు(పీవో), సహాయ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీవో)లను, ఇతర పోలింగ్ అధికారులు (ఓపీవో) ర్యాండమైజేషన్ నిర్వహించారు. రిజర్వ్ సిబ్బందిని కలుపుకుని జిల్లా పరిధిలోని మూడు సెగ్మెంట్లకు మొత్తం 4,544 మంది పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ జరిపారు. వీరిలో పీవోలు 1,136 మంది, ఏపీవోలు 1,136 , ఓపీవోలు 2,272 మంది ఉన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎంపిక చేసిన వివిధ కేంద్రాల్లో మాస్టర్ ట్రైనర్స్ పోలింగ్‌పై శిక్షణ తరగతులు నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పోలింగ్ విధుల కోసం నియమించబడిన సిబ్బందికి తక్షణమే ఉత్తర్వులు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో ఆర్డీవోలు మధుసూదన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంతు రావు, సంబంధిత తహసీల్దార్లు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు హకీమ్, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి బీఆర్ఎస్ చేయూత

- నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్
- జిల్లా కేంద్రంలో ఇఫ్తార్ విందుకు హాజరు

ఎంపీ అభ్యర్థికి స్వీటు తినిపిస్తున్న మైనార్టీ సంఘం అధ్యక్షుడు, పక్కన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల, మార్చి 26 : ముస్లింల సంక్షేమానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రూబీ ఫంక్షన్ హాల్‌లో రంజాన్ సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బీఆర్ఎస్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ మంత్రి రాజేశం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమం కోసం కృషి చేసిందన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో మసీద్, షాదీఖానా, ఖబరస్తాన్ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. షాది ముబారక్ ద్వారా రూ.1.16 లక్షలు అందజేసినట్లు పేర్కొన్నారు. జగిత్యాలలో ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇక్కడ మైనార్టీ నాయకులు ఉన్నారు.

మాజీ భర్తే హంతకుడు

- విడాకుల తర్వాత మరో వ్యక్తిని పెండ్లి చేసుకోవడం ఇష్టం లేక దారుణం

మ్యాడంపల్లిలో యువతిహత్య కేసు నిందితుడు దొరికాడు

మల్యాల పోలీస్‌స్టేషన్‌లో హత్యకేసు వివరాలు వెల్లడిస్తున్న సీఐ నీలం రవి, ఎస్ఐలు రహీం, కుమారస్వామి

మల్యాల, మార్చి 26: ప్రేమించాడు. పెండ్లి చేసుకున్నాడు. రెండేండ్ల తర్వాత విడాకులు ఇచ్చాడు. ఎవరి దారి వారు చూసుకున్నారు. అయితే సదరు యువతి ఇటీవలే మరో వ్యక్తిని పెండ్లి చేసుకోగా, మాజీ భర్త జీర్ణించుకోలేక పోయాడు. 'నువ్వే కావాలి' అంటూ నమ్మించి హత్య చేశాడు. ఈ నెల 18న మ్యాడంపల్లిలో శివారులో జరిగిన హత్య జిల్లాలో కలకలం రేపగా, కేసును మల్యాల పోలీసులు ఛేదించారు. ఈ మేరకు మంగళవారం మల్యాల సీఐ నీలం రవి, మల్యాల ఎస్ఐలు అబ్దుల్ రహీం, కుమారస్వామి కలిసి నిందితుడిని అరెస్ట్ చూపారు. సీఐ నీలం రవి తెలిపిన వివరాల ప్రకారం.. గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామానికి చెందిన కొల్లూరి నరేశ్ 2018లో జగిత్యాలలో మినరల్ వాటర్ ప్లాంట్‌లో పనిచేశాడు. ఈ క్రమంలో జగిత్యాలకు చెందిన అంజలి పరిచయం కాగా రెండేళ్లు ప్రేమించుకున్నారు. అనంతరం ప్రేమ వివాహం చేసుకున్న అంజలి, నరేశ్ రెండేళ్లు కలిసి కాపురం చేశారు. తర్వాత మనస్పర్థలు రావడంతో పెద్దల సమక్షంలో విడిపోయారు. విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత కొన్ని రోజులకు అంజలిని యాదాద్రి జిల్లా మాసంపల్లికి చెందిన లక్ష్మారెడ్డికి ఇచ్చి తల్లిదండ్రులు వివాహం చేశారు. అయితే అంజలి నుంచి నరేశ్ విడాకులు తీసుకున్నప్పటికీ ఆమెను మర్చిపోలేకపోయాడు. తరచూ ఆమెకు ఫోన్లు చేస్తూ వేధించేవాడు. ఈ క్రమంలోనే ఆమెకు మాయమాటలు చెప్పి ఈనెల 17న జగిత్యాలకు రప్పించాడు. నరేశ్ బైక్‌పై ఆమెను ఎక్కించుకొని గొల్లపల్లి వైపు బయలుదేరారు. అంజలి మరో వ్యక్తిని వివాహం చేసుకోవడాన్ని జీర్ణించుకోలేక మార్గంమధ్యలో మ్యాడంపల్లి శివారులో ఆమెను ఇష్టంవచ్చినట్లు కొట్టాడు. గొంతు నులిమి హత్యచేసి, మృతదేహాన్ని పొదల్లో పడేసి పరారయ్యాడు. అయితే యాదాద్రి జిల్లాలో యువతి మిస్సింగ్ కేసు నమోదు కావడం, తల్లిదండ్రులు మృతదేహాన్ని పరిశీలించి తమ కూతురే అని ధ్రువీకరించారు. ఈక్రమంలో తల్లి గుజ్జుల రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టి, అంజలిని నరేశ్ హత్యచేసినట్లు గుర్తించి అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. విచారణలో నరేశ్ నేరం ఒప్పుకున్నట్లు చెప్పారు.

మత్తులో మైనర్ల హంగామా

- జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డులో ఘటన

జగిత్యాల కలెక్టరేట్, మార్చి 26: పట్టుమని 12 ఏండ్లు కూడా నిండని నలుగురు మైనర్లు పుల్లుగా తాగి నానా బీభత్సం సృష్టించిన ఘటన జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డులో మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో మహాలక్ష్మీనగర్ ప్రాంతంలో మంగళవారం నలుగురు బాలురు మత్తులో జోగుతూ రోడ్డుపైకి చేరుకున్నారు. సోయి లేకుండా నడుస్తూ కనిపించిన చిన్నారులను, స్థానికులు వారించే ప్రయత్నం చేయగా వారిపై రాళ్లు విసిరారు. బిగ్గరగా కేకలు వేస్తూ రోడ్డు పక్కన ఉన్న ఇండ్ల ఎదుట ఉన్న వస్తువులను తన్నుతూ కిందపడేసి పగులగొట్టారు. స్థానికులు ఐసీపీఎస్ ఆధ్వర్యంలో నడిచే బాలరక్షక్ వాహనానికి, పోలీసులకు సమాచారం అందించారు. బాలరక్షక్ వాహనంలో రావాల్సిన సిబ్బంది బైక్‌పై రావడంతో బీభత్సం సృష్టిస్తున్న మైనర్లను అదుపులోకి తీసుకోవడం కష్టతరమైంది. వారిపైనా బాలురు రాళ్లతో దాడికి యత్నించారు. ఒకరిని పట్టుకోగా, మరో ముగ్గురు అక్కడి నుంచి ఎస్కేప్ అయ్యారు.

గుల్ఫారం కలిపిన కల్లు తాగినట్లు తేలింది..

మత్తులో అల్లరి చేస్తున్న మైనర్లలో ఒకరిని రెస్క్యూ చేశాం. బాలుడు పూర్తిగా మత్తులో ఉన్నాడు. తన వివరాలు సైతం చెప్పలేని స్థితిలో ఉండడంతో మత్తు దిగేందుకు చర్యలు తీసుకున్నాం. కొంత స్పృహలోకి వచ్చాడు. హోలీ నాడు డబ్బులు రావడంతో పావుబాజీ, గుల్ఫారం కలిపిన కల్లు తాగినట్లు బాలుడు తెలిపాడు. బాలుడి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చాం. తల్లిదండ్రులతో మాట్లాడిన తర్వాత పిల్లాడిని ఇంటికి పంపించాలా..? లేక సంరక్షణ కోసం హోంకు పంపించాలా..? అనే విషయమై చర్చిస్తాం. మైనర్లకు మత్తు పదార్థాలు కానీ, మత్తు కలిగించే ఏ పానీయాలు అందించడం నేరం. బాలురు కల్లు తాగారా..? లేక మరే ఇతర మత్తు పదార్థాలు తీసుకున్నారా..? అనే విషయాన్ని విచారిస్తాం. బాధ్యులపై చర్యలకు ఉపక్రమిస్తాం.

- భాగ్యలక్ష్మి, సీడబ్ల్యూసీ చైర్మన్

మల్లాపూర్ ఠాణాలో దావత్ కలకలం

- రాజకీయ నేతలతో సిబ్బంది విందు
- ఆలస్యంగా వెలుగులోకి ఘటన
- ఉన్నతాధికారులకు ఎస్ఐ నివేదిక

మల్లాపూర్, మార్చి 26: మల్లాపూర్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ వేదికగా ముగ్గురు సిబ్బంది రాజకీయ నేతలతో కలిసి దావత్ చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పది రోజుల క్రితం మండలంలోని రెండు గ్రామాలకు చెందిన ఇద్దరు నాయకులతో కలిసి రాత్రి సమయంలో పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఓ హెడ్ కానిస్టేబుల్, మరో ఇద్దరు కానిస్టేబుళ్లు తమ హద్దులు మీరి దావత్ చేసుకున్నట్లు సమాచారం. ఏకంగా పోలీస్‌స్టేషన్ కార్యాలయంపైనే మందు, విందు దావత్‌తో జల్సా చేసినట్లు ప్రచారం జరుగుతున్నది. దావత్ జరుగుతున్న క్రమంలో అక్కడికి వచ్చిన మరో పోలీస్ అధికారి, ఈ వ్యవహారాన్ని ప్రత్యక్ష్యంగా చూసి ఆశ్చర్యానికి గురైనట్లు తెలిసింది. చివరికి విషయం ఆ నోటా.. ఈ నోటా పడి స్పెషల్ బ్రాంచి అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులకు చేరినట్లు సమాచారం. ప్రజలకు జవాబు దారీగా ఉండాల్సిన పోలీసులే ఇలాంటి చర్యలకు పాల్పడడం ఏమిటని జోరుగా చర్చ జరుగుతున్నది. కాగా, ఈ విషయమై స్థానిక ఎస్ఐ కిరణ్‌కుమార్‌ను వివరణ కోరగా, సంఘటన జరిగినప్పుడు జిల్లా కేంద్రంలో ప్రధాన మంత్రి పర్యటన బందోబస్తు విధుల్లో ఉన్నానని, విషయం తెలిసిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నివేదిక సమర్పించినట్లు చెప్పారు.

బీఎల్వోలతో సమావేశం

మల్లాపూర్, మార్చి 26: మండల కేంద్రంలోని మండల పరిషత్‌లో మంగళవారం తహసీల్దార్ బీఎల్వోలతో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ వీర్‌సింగ్ మాట్లాడుతూ, ఓటు హక్కుపై గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. ఇక్కడ నాయబ్ తహసీల్దార్ శ్రావణి, ఆర్ఐ సురేశ్‌కుమార్, బీఎల్వోలున్నారు.

ప్రజా సేవే లక్ష్యం

- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి
- జగిత్యాల పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం

మాట్లాడుతున్న జీవన్ రెడ్డి

జగిత్యాల, మార్చి 26 : ప్రజలకు సేవచేయడమే లక్ష్యమని పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని అంగడి బజార్లోని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ నివాసంలో మంగళవారం పద్మశాలీ సంఘ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భం గా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ, జగిత్యాల ప్రజల రుణం తీర్చుకోలేనిదన్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే చక్కెర కర్మాగారం పునరుద్ధరించేదని విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి లక్ష్మణ్, మున్సిపల్ మాజీ చైర్మన్లు గిరి నాగభూషణం, జీఆర్ దేశాయి, విజయలక్ష్మి, నందయ్య, పద్మశాలీ సంఘ అధ్యక్షుడు శ్రీనివాస్, కౌన్సిలర్లు, నాయకులు, సభ్యులు, పాల్గొన్నారు.

గుడ్డు ఎందుకు విసిరావని అడిగినందుకు..

- హోలీ వేడుకల్లో మహిళ పై కొడవలితో దాడి
- చికిత్స పొందుతూ మృతి

రమ(ఫైల్)

జగిత్యాల రూరల్, మార్చి 26 : తమ ఇంటిపై గుడ్డు ఎందుకు విసిరావని అడిగినందుకు ఓ యువకుడు మహిళపై కొడవలితో దాడి చేయగా, తీవ్ర గాయాలతో దవాఖానలో చేరిన ఆమె పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందింది. జగిత్యాల అర్బన్ మండలంలోని తిప్పన్నపేట గ్రామంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సోమవారం హోలీ సందర్భంగా ఇదే గ్రామానికి చెందిన బోగు ప్రకాశ్ అనే వ్యక్తి విసిరిన కోడిగుడ్డు మేడిశెట్టి రమ (40) ఇంటిలో పడింది. దీంతో ఆమె కొడుకు రిషి కోడిగుడ్డు ఎందుకు విసిరావని ఆ యువకుడిని ప్రశ్నించడంతో ఇద్దరి మధ్య గొడవ మొదలైంది. దీంతో తన కొడుకుతో గొడవ పడుతున్న ప్రకాశ్‌ను రమ అడ్డుకునే ప్రయత్నం చేసింది. కోపంతో ఉన్న ప్రకాశ్ అక్కడే ఉన్న కొడవలితో మహిళ గొంతుపై దాడి చేశాడు. దీంతో ఆమె గొంతు తెగి తీవ్రంగా గాయపడగా, స్థానికులు వెంటనే చికిత్స కోసం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మహిళ మృతి చెందింది. రమ కూతురు మేడిశెట్టి వాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ సదాకర్ తెలిపారు.

యువతి వివాహానికి పుస్తెమట్టెల అందజేత

అంకితకు పుస్తెమట్టెలు అందజేసిన రాజేంద్రప్రసాద్

పెగడపల్లి, మార్చి 26 : వెంగళాయిపేటకు చెందిన పేద యువతి ఆత్మకూరి అంకిత వివాహానికి మంగళవారం నామపూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ కొమురవెల్లి ఆనందంప్రసూన, వారి కుమారుడు కొమురవెల్లి రాజేంద్రప్రసాద్ పుస్తెమట్టెలు, కొత్త బట్టలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తోట మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సాగి రాజేశ్వర్‌రావు, నామాపూర్ మాజీ ఉప సర్పంచ్ సంతోష్, మాజీ ఎంపీటీసీ ఆత్మకూరి చందు ఉన్నారు.

అంజన్న ఆలయానికి వెండి గద బహూకరణ


ఆలయ సిబ్బందికి వెండి గదను అందజేస్తున్న మల్లారెడ్డి కుటుంబ సభ్యులు

మల్యాల, మార్చి 26 : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానానికి సిద్దిపేట జిల్లా మిట్టపల్లికి పీకవల్లి మల్లారెడ్డి కుటుంబ సభ్యులు సుమారు 250 గ్రాముల వెండి గదను బహూకరించారు. ఈసందర్భంగా ఆలయ సిబ్బందికి వెండి గదను అందజేయగా, దాత కుటుంబ సభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తలాదేవి, సంపత్ తదితరులున్నారు.

పసుపు క్వింటాల్ @ 15,201

మెట్‌పల్లి, మార్చి 26 : మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం పసుపు కాడి రకానికి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.15,201 ధర పలికింది. కనిష్ఠంగా రూ.3 వేలు, పసుపు గోళకు గరిష్ఠంగా రూ.14,111, కనిష్ఠంగా రూ.3వేలు, పసుపు చూరకు గరిష్ఠంగా రూ.12,016, కనిష్ఠంగా రూ.7,111వేలు ధర పలికింది. ఇప్పటివరకు మార్కెట్‌లో 20655 క్వింటాళ్ల పసుపు కొనుగోలు జరిగినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

విద్యార్థులకు అవగాహన

కోరుట్ల, మార్చి 26: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టు విద్యార్థులకు మంగళవారం వ్యవసాయాధికారి నాగమణి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 'వ్యవసాయంలో కృత్రిమ క్రిమి సంహారక మందుల రకాలు, వాటి వాడకం, జీవ వైవిధ్యం వల్ల పర్యావరణానికి కలిగే దుష్ప్రభావాల'పై ఆమె విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇక్కడ ప్రిన్సిపల్ వాసవి, ఏఈవో సంధ్య, విద్యార్థులు ఉన్నారు.

మల్లికార్జున్‌స్వామి కల్యాణోత్సవం

సారంగాపూర్, మార్చి 26 : బీర్‌పూర్ మండలం రంగసాగర్ గ్రామ శివారులోని మల్లికార్జున స్వామి కేతమ్మల ఆలయంలో ఉత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణ వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జగిత్యాల నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి భోగ శ్రావణి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఇక్కడ జడ్పీటీసీ పాత పద్మర మేశ్ ఉన్నారు.

'ఉపాధి' కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు

కొడిమ్యాల, మార్చి 26 : చెప్యాలలో ఉపాధి హామీ కూలీలకు మంగళవారం పని ప్రదేశంలో డీఆర్డీవో అదనపు పీడీ మదన్ మోహన్ ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఇక్కడ ఏపీవో సతీశ్, ఇంజినీర్ రఘుపతి ఉన్నారు.

భార్య ఆత్మహత్యకు కారణమైందని..

- మరో మహిళ హత్య
- ఇరుకుటుంబాల మధ్య భూతగాదాలు
- ఒకే రోజు ఇద్దరు మృత్యువాత

ధర్మపురి/ధర్మపురి రూరల్, మార్చి 26 : రెండు కుటుంబాల మధ్య కొంతకాలంగా నెలకొన్న భూ తగాదాల నేపథ్యంలో జరిగిన గొడవల కారణంగా మనస్తాపం చెంది మంగళవారం ఓ మహిళ ఆత్మహత్య చేసుకోగా.. తన భార్య మరణానికి కారణమైందని ఆమె భర్త మరో మహిళను హత్య చేశాడు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం కమలాపూర్‌లో జరిగిన ఈ ఘటనలకు సంబంధించి ఏఎస్ఐ రాజు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. కమలాపూర్‌కు చెందిన పులి గంగయ్య, పులి లక్ష్మణ్‌కు కొంతకాలంగా భూతగాదాలు నెలకొన్నాయి. వీటి కారణంగా పలుమార్లు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లడంతో పాటు గ్రామంలో పంచాయితీలు కూడా జరిగాయి. మంగళవారం కూడా గొడవలు కావడంతో మనస్తాపం చెందిన పులి గంగయ్య భార్య పులి రేణుక(40) ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. కల్లు గీత పనిమీద వెళ్లిన గంగయ్యకు ఓ వ్యక్తి ఫోన్‌చేసి ఆత్మహత్య విషయం తెలిపాడు. దీంతో ఇంటికి చేరిన గంగయ్య తన భార్య మృతదేహాన్ని చూసి కోపోద్రిక్తుడయ్యాడు. తన భార్య చావుకు పక్కింట్లో ఉండే తన చిన్నమ్మ పులి పద్మ(45)నే కారణమనే అనుమానం, క్షణికావేశంతో తనవద్ద ఉన్న ఉలితో దాడిచేసి పొట్ట, మెడ భాగంలో పొడిచాడు. దీంతో తీవ్రం